Department of History
STSN Govt. Degree College, Kadiri
Anantapuram, Andhra Pradesh

..........................................................................

Students Study Projects

# Topic: Sri Venkataeswara Swamy Temple at Tirumala Tirupathi.

Group: III BA

By

J.Bhagya lakhmi


K.Ramanamma

R.Karishma

T.Gowthami

G.Swarupa Rani

Scanned with CamScanner





శ్రీవారి కళ్యాణోత్సవం

Scanned with CamScanner

# ఓం
# నమో వేంకటేశాయ
# తిరుమల తిరుపతి వేంకటేశ

ఏ దేవదేవుడు కలియుగము భారతదేశమున ఇలయందు వెలసి ప్రత్యక్ష దైవమయ్యెనో,

ఏ భక్త రక్షకుడు నమ్మిన వారి కోరికలను తీర్చి కోరిన కోర్కెల వాడయ్యెనో,

ఏ స్వామి భక్తుల తమ మొక్కులు పొరపాటున మరిచి పోయినా వడ్డీతో సహా వసూలు చేయుచూ వడ్డీకాసుల వాడయ్యెనో,

ఏ భగవానుడు ఏడు కొండల మధ్య వెలసి ఏడుకొండల వాడయ్యెనో,

ఆ వేంకటాచలపతియైన శ్రీ వేంకటేశ్వరుడు - కొలిచిన వారికి కొంగు బంగారము - పిలిచిన వారికి పలుకుతూ, సేవించిన వారికి చింతామణి, నమ్మిన వారికి సొమ్ము, ఆశ్రయించిన వారికి అండయైనాడు.

అట్టి ఏడుకొండల స్వామి మహాత్మ్యమును అందరూ చదివి ధన్యులగుదురుగాక! అట్టి వారిని శ్రీ పద్మావతి సమేతుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి సర్వదా రక్షించుగాక!

Scanned with CamScanner

నారదమహాముని బ్రహ్మదేవుని కుమారుడు గొప్ప భక్తుడు. హరినామ స్మరణ చేస్తూ అన్ని లోకాలు తిరుగుతూ ఉంటాడు. భక్తులను పరిరక్షించాలను రక్షించే విషయంలోనూ, దుర్మార్గులను శిక్షించే విషయంలోను నారాయణ మూర్తికి అండగా ఉండి చాలా చాలా కలహాలు కల్పించి ఆనందించేవాడు. నారదుడు ఒక నాడు బ్రహ్మదేవుని చూచుటకు సత్యలోకానికి వెళ్ళాడు. అప్పుడు బ్రహ్మదేవుడు పద్మాసనం మీద కూర్చుండి నాలుగు మోములతో నారాయణ ధ్యానం చేస్తున్నాడు. బ్రహ్మదేవుని భార్య అయిన సరస్వతి దేవి పక్కన కూర్చుని వీణ వాయిస్తూ స్వరయుక్తంగా కమ్మటి కంఠ ధ్వనితో గానం చేస్తూ ఉన్నది. ఆ సభలో ఇంద్రుడు మొదలైన దిక్పాలకులు సూర్యుడు, నవగ్రహాలు, సప్త ఋషులు వారి వారి పనుల కొరకు బ్రహ్మదేవుని దగ్గరకు వచ్చారు. ఆ సమయానికి నారద ముని సభలోకి వచ్చాడు. అక్కడ ఉన్న పెద్ద లందరికి నమస్కారం చేసాడు. కూర్చున్నాడు.

బ్రహ్మ దేవుడు నారద మునిని చూసి నారద ముని నీవు ఒక మహా కార్యం చేసి లోకానికి మేలు చేయవలసినది అది ఏమిటంటే భగవంతుడైన నారాయణ మూర్తి అవతారం కలియుగంలో లేదు. మానవులందరూ దేవుని యందు భక్తి లేక మూర్ఖులై పాపం పనులు చేస్తూ నరకం పొందుతున్నారు. కనుక నీ గొప్ప చాతుర్యంతో ఎలాగైనా విష్ణుమూర్తిని భూలోకంలో అవతారం ఎత్తేట్లు చేయవలసినది అప్పుడు మానవులు దైవ భక్తి కలిగి ఉంటారు. లోక కళ్యాణం కలుగుతుంది. అని బ్రహ్మ దేవుడు నారదునికి కోరెను.

Scanned with CamScanner

# నారదుడు మునుల మహాత్యము చూడవచ్చుట:-

నారదమునికి తండ్రి చెప్పిన ఆలోచన మంచిగానే తోచింది ఎలాగైనా ఆ పని చేసి లోకానికి మేలు చేయాలని నిశ్చయించాడు. నారదుడు బ్రహ్మదేవుని వద్ద సెలవు తీసుకొని హరినామ స్మరణ చేస్తూ భూలోకానికి వచ్చి గంగాతీరం చేరాడు. నారాయణుని మూర్తిని వైకుంఠం నుండి భూలోకానికి రప్పించే అంకురార్పణ చేద్దాం అనుకున్నాడు. అప్పుడు కశ్యపుడు మొదలైన మునీశ్వరులంతా చేరి గంగాతీరంలో గొప్ప యజ్ఞం చేస్తున్నారు. నారదుడు యజ్ఞశాలకు వచ్చాడు. ఆ యజ్ఞశాలలో మునీశ్వరులు యజ్ఞం చేస్తున్నారు. ఆ యజ్ఞం లోక కళ్యాణం కొరకు చేయునది. అక్కడ యజ్ఞం చేసే వారంతా మహా తపస్సంపన్నులు. నారదముని అది చూసి ఆనందించి తన ఆలోచనకు అంకురార్పణ ఇక్కడే ప్రారంభించవలెనని నారదుడు అనుకున్నాడు. నారదముని మునులకు నమస్కరించి అయ్యా! మీరు గొప్ప మహానుభావులు మీరు మహాభక్తిలో చేస్తున్న ఈ యజ్ఞంనకు నేనెంతో ఆనందిస్తున్నాను. కాని నా మనసులో ఒక సందేహం కలిగింది మీరు చేసే యజ్ఞం ఏ దేవుడు గురించి ఆ యజ్ఞంనకు ఫలం ఇచ్చే దేవుడు త్రిమూర్తులలో ఎవరు నేను ఎన్నాళ్ళ నుంచి యజ్ఞఫలం ఇచ్చే దేవుణ్ణి తెలిసి కోనలేక తికమక పడుతున్నాను. మహానుభావులు మీరు నా సందేహం తీర్చి పుణ్యం కట్టుకోవలసినది అని అన్నాడు. నారదముని మాటలకు ఆ మునులంతా తెల్లపోయారు. త్రిమూర్తులలో ఎవరి పేరు చెప్పుటకు సాహసించలేక పోయారు.

Scanned with CamScanner



Scanned with CamScanner

నారదముని అడిగిన ప్రశ్నకు మునీశ్వరులు సమాధానం చెప్పలేక మౌనంగా ఉన్నారు. అప్పుడు నారదముని మహా మీరు చేసే యజ్ఞం అర్థం తెలియకుండా చేసే యజ్ఞం వ్యర్థం కదా. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ముగ్గురిలో మోక్షం ఇచ్చే దేవుడెవరు ముందుగా తెలుసుకొని యజ్ఞఫలం ఆ దేవునకు ధారపోసి మోక్షం పొందండి. ఈ పరీక్ష వల్ల మునీశ్వరులు ఆలోచన ప్రకారం త్రిమూర్తులను ఒప్పక పరీక్ష చేస్తారు. ఆ పరీక్షలో బ్రహ్మదేవుడు, శంకరుడు ఓడిపోతారు. నారాయణ మూర్తి గెలుస్తాడు. ఆ పరీక్ష వలన లక్ష్మీదేవికి నారాయణునికి కలహం వచ్చి వైకుంఠం వదిలి భూలోకంలో వెలుస్తారు. ఆ అవతార మూర్తిని సేవించి ప్రజలందరూ తరిస్తారు.

## మునులు తమలో తాము కలహించుట :-

మునీశ్వరులు మనస్సులలో సందేహం కలుగుతుంది. కొందరు బ్రహ్మదేవుని పక్షము మరికొందరు శివుని పక్షం ఇంకొందరు విష్ణుదేవుని పక్షము నిలిచారు. శివుడు గొప్పవాడని శైవ మతస్థులు చాటుతున్నారు. విష్ణువే యజ్ఞఫలం ఇచ్చేదని వైష్ణవ స్వాములు వాదించారు. సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడు గొప్పవాడని బ్రహ్మ పక్షం వారు వెల్లడించారు. ఈ విధంగా మునీశ్వరులు వారి వారి ఇష్ట దైవాలను గొప్పదనాన్ని కొంటుంటా ఉపన్యసిస్తూ ఇతర మత దేవుళ్ళ హాస్యం చేస్తూ తిరస్కారాలలో దిగారు. మరికొందరు శ్రీ నారదుని కలహం పెట్టి వెళ్ళడని నిందించారు.

# బృగుముని కైలసం చేరుట:-

బ్రహ్మ దేవుని సంగతి తెలిసినది. ఇక ఈశ్వరుని సంగతి తెలుసుకుందాం అని భృగు మహాముని కైలాసమునకు చేరాడు. నందీశ్వరుడు, భృంగీశ్వరుడు, చండీశ్వరుడు మొదలైన ప్రమథగణములు, శివనామ జపధ్యానంలో మునిగి ఉన్నారు. కైలాస పర్వతం మీద ఎటుచూసినా పంచాక్షరి మంత్ర ప్రణవనాదమే గాని మారుమ్రోగుతోంది. భృగు మహాముని పరమేశ్వరుని మందిరం వద్దకు వెళ్ళాడు. వాకిటిలో కావలి ఉన్న వానితో ఓయీ! శివుడు ఏమి చేయుచున్నాడు అని ప్రశ్నించాడు. వారు అయ్యా! పరమేశ్వరుడు పార్వతితో ఏకాంత మందిరంలో ఉన్నాడు. ఇప్పుడు తమకు దర్శనం కాదు. మరొకప్పుడు దయచేయవలసింది అన్నాడు.

భృగు మహాముని మంచి సమయానికి వచ్చితిని అన్నాడు. నేను శివుణ్ణి పరీక్షించుటకు ఇదే అదును అనుకొని సేవకులు పోవద్దు అని చెప్పిన వినకుండా భయం లేకుండా లోపలికి వెళ్ళాడు. పరపురుషుని చూసి సతి పార్వతి దేవి సిగ్గుతో పక్కకు తొలగి పోయింది. ఏకాంతంగా ఉన్న ఆలుమగల వద్దకు పోగూడదని తెలిసియు మూర్ఖంగా వచ్చిన భృగు మహాముని మీద పరమేశ్వరునకు అంతులేని ఆగ్రహం వచ్చింది. అసలే రుద్రుడు అయినా కోపం వచ్చింది. శివుడు చిందులు తొక్కుతూ పిడుగు వంటి ధ్వనితో ఇలా అన్నాడు.

శ్రీ హరి మొదటి శాంత స్వభావానికి భృగుమహాముని ఆనందపడి భగవంతుని తాను తన్నిన మహాపరాధానికి పశ్చాత్తాపముగా ఇలా ప్రార్థించాడు.

నారాయణా! జగన్నాథా! నాకు పరీక్షకై పరమాత్ముడైనా నిన్ను తన్ని పాపం తెచ్చుకున్నాను. నా వంటి క్రూరుడు ఎక్కడైనా ఉన్నాడా? నిన్ను తన్నిన పాపం నేనెన్ని జన్మలు ఎత్తినా పోవునా? నా గతి ఏమి నా తప్పు క్షమించు ప్రభూ! అని భృగుమహాముని అనేక విధములుగా శ్రీహరిని ప్రార్థించాడు.

మాధవుడు మందహాసంతో నాయనా భృగుమహాముని ఈ విచారం వదిలివేయ్యి. నీ మనస్సు నాకు తెలుసు నీవు తప్పు చేయువాడవు కావు. నీవల్ల నా గొప్పదనము వెల్లడైంది. అని బుజ్జగించి పంపెను.

## లక్ష్మీదేవి విష్ణువుతో సంభాషించుట :-

భృగు మహాముని వెళ్ళిపోయిన తర్వాత లక్ష్మీదేవి శ్రీహరితో ఇలా అన్నది. లక్ష్మీదేవి భృగు మహాముని చేసిన పనికి చాలా కోపం వచ్చి

నాథా! ఆ భృగుమహామునికి ఎంత పొగరు పదునాలుగు లోకములకు ప్రభువులైనా నాయందు ఇంత నిర్లక్ష్యంగా ప్రవర్తించినాడు. బ్రహ్మాదిదేవ సకల దేవతలచే పూజింపబడే మిమ్మల్ని తన్నటం ఎంత ఘోరం ఆ ఇక మీ వక్షస్థలము నాకు నివాసం కదా మీ రొమ్ము నా తన్నిన నన్ను తన్నినట్టు కదా! ఆ దుర్మార్గుని సర్వనాశనం చేస్తాను. ఇంతకు వానిని లాభం ఏమి మిమ్మల్ని తన్నిన ఆ దుర్మార్గుని దండింపక

Scanned with CamScanner

## ఆవు. లేక విష్ణువుకు పాలను ఇచ్చుట:-

ఆ ఆవు మందలో పాటు మేత మేయగా ఒంటరిగా పోయి విష్ణు మూర్తి దాగి వున్న పుట్టలో ఎవరికి తెలియకుండా తన పాలు ఆ పుట్టలో కురిపించి మరల వచ్చి మందలో చేరుతుండేది. ఆ ఆవు ఇంటిలో మాత్రం పాలు ఇవ్వడం లేదు.

## విష్ణుమూర్తి చోళ రాజును శపించుట:-

ఒక నాడు చోళరాజు భార్య గొల్లవానిని పిలిచి ఓరీ! ఇంత వరకు ఒకరోజైనా కొత్త ఆవు పాలు ఆ ఆవు పాలు ఇవ్వలేదా లేక పాలను నీవే దొంగిలించుకుంటున్నావా అని కోపించింది. ఆ గొల్లవాడు భయపడి అమ్మా! నాకు ఏ పాపం ఎరుగను. ప్రతిరోజు సాయంకాలం ఇంటికి రాగానే అన్ని ఆవుల వలెనే దీని వద్దకు కూడా పాలు పిండుటకు పోగా పాలు లేక చూసాను అది పొదుగు చూసినా. ఇది ఏ మాయో నాకు అర్థం కావడం లేదు. ఆ మాటలు మహారాణి విని మండి పడి ప్రతి ఆవు వద్ద పాలు లేకుండా వుంటాయా నీ మాటలు నమ్మరాదు ఈ రోజు నుంచి పాలు లేకుండా నిన్ను కఠినంగా శిక్షిస్తాను. అని కోపించింది. గొల్లవాడు భయపడి అక్కడి నుండి వెళ్ళి రోజులాగే ఆవులను మేతకు వదిలి ఆ ఆవుల వెనకాలే వెళ్ళి ఆ ఆవు జాడలను గమనిస్తూ వుండి వుండేవాడు. రోజులాగా ఆ ఆవు కొండలోని దారి వైపు పోయింది. ఈ గొల్లవాడు కనిపెట్టుకొని ఆవు వెనకాల వెళ్ళాడు. అప్పుడు ఆ ఆవు మందను వదిలి పుట్ట వద్దకు పోయింది. తన పొదుగును పుట్ట పై నుంచి పాలధారలు పుట్ట లోనికి కార్చుచున్నది.

Scanned with CamScanner

నాకు ఇక్కడ తలదాచుకోవడానికి కొంత స్థలము ఇచ్చి ఆశ్రమం కట్టుకోవాలని కోరుకుంటున్నాను. అప్పుడు వరాహ స్వామి అయ్యా! మీ కోరిక మంచిదె కాని నేను ఉచితముగా నీకు స్థలము ఇవ్వలేను నేను స్థలము ఇచ్చుటకు క్రయధనము నాకు ఇచ్చిన నా కోరిక తీర్చుదును అనెను. అప్పుడు శ్రీహరి మహానుభావా నేను లక్ష్మికి దూరమై చాలా దీన స్థితిలో ఉన్నాను. నా దగ్గర ఒకటి చిల్లి గవ్వ లేని కారణ క్రయధనము నేనెలా ఇవ్వగలను. మీరు నాకు స్థలము ఇచ్చినచో అందుకు నాకు ప్రతిఫలంగా నా భక్తులను కొండకు రప్పించి వారిచేత ముందుగా మీ దర్శనం చేయించి తరువాత మీకు నైవేద్య కానుకలు చెల్లింపు చేసి అనంతరం నేను స్వీకరిస్తాను. ఇంత కంటే నేను మీకు ఏమి ఇవ్వలేను అని ప్రార్థించెను. వరాహ స్వామి సంతోషించి ఆ కొండపై 100 అడుగుల స్థలము శ్రీహరికి ఇచ్చెను. వరాహ స్వామి నా వద్ద వకుళా మాత అనే ఒక భక్తురాలు ఉన్నది. ఆమె నీకు అన్ని సౌకర్యాలు చూస్తుంది. అని వకుళా మాతని విష్ణువుకు అప్పగించెను.

## శ్రీహరి వకుళాదేవి తన చరిత్ర చెప్పుట:-

శ్రీ హరి వకుళామాతకి వరాహ స్వామి చూపిన స్థలంలో పర్ణశాల వేసుకొని నివసించెను. వకుళా మాత నాయనా నీవు ఎవరు? ఈ అరణ్యంలో ఒంటరిగా తిరుగుటకు కారణం ఏమి? నీ తలకు ఈ గాయం ఎలా జరిగింది అని అడిగింది.

శ్రీ హరి నేను ఒక అభాగ్యుడను చాలా కష్టాలు పడి కొండ మీదకు చేరాను నాకు ఎవరు లేరు ఒక కారణం వల్ల గోపాలుడు నా తలకు గాయం చేసెను. నన్ను చూచువారు ఎవరు లేరు ఇప్పటికి నాకు నా తల్లి ఇంకా ఏమి చెప్పను అని చెప్పెను.

కేశవభట్టు వెంకటాచలము చేరి ఆకాశగంగలో మునిగి తన మొదటి రూపమును పొందెను.

## పాపనాశ తీర్థము

పూర్వకాలమున భద్రమతి అను బ్రాహ్మణుడుం-డెను. అతడు వేదము చదువుకొనని వాడు. అతనికి ఆరుగురు భార్యలుండిరి. ఆ భార్యలయందు అందరికీ సంతానము కలిగెను. ఇంటిలో ఎక్కడ చూచినను ఆ పిల్లలు గుంపులుగా నిండిపోయెను.

అతడు సామాన్యమైన సంసారి. అతనికి వచ్చు ఆదాయము సంసారమునకు చాలక పోయెను. దరిద్రము ఎక్కువ ఆయెను. భార్యలూ, పిల్లలు బాధించుచుండిరి. దరిద్రబాధలో మగ్గి ఆ బ్రాహ్మణుడు కృశించుచుండెను.

ఆ బ్రాహ్మణుని భార్యలలో యశోవతియను కాంత ఒకర్తు విచారము చేసి పల్కెను. "నాథా! అనేక దానములలో భూదానము చేయువారికి మహైశ్వర్యములు లభించు నందురు. "వెంకటాచలమున గల పాపనాశ తీర్థములో స్నానము చేసి భూదానము చేసిన వారికి సమస్త భోగములూ కలుగును. మహాపర సుఖములు కల్గును. సకల పాపములు హరించును" అని పూర్వము మా తండ్రికి నారదముని చెప్పగా వింటిని. మీరు అట్లు చేయవలసినది" అని చెప్పెను.

ఆ బ్రాహ్మణుడు భార్యమాటలు విని వెంటనే సమీపమున నున్న ఒక అగ్రహారమునకు పోయి ఒక గృహస్థువలన మూడు చేతులు కొలతగల భూమిని తాను దానము పొంది అక్కడనుండి వెంకటాచలము చేరి పాపనాశ తీర్థమున స్నానమాడి స్వామిని సేవించి తాను దానముగా సంపాదించిన మూడు చేతుల పరిమితమైన భూమిని వేరొక బ్రాహ్మణునకు దానము ఇచ్చెను.

పాపనాశనమున చేసిన భూదానమునకు భగవంతుడు ప్రత్యక్షమైన సకలమైన భాగ్యములు ప్రసాదించెను.

## చక్ర తీర్థము

పద్మనాభుడు అను ఒక భక్తుడు సంతార సాఖ్యయము వద్ద పర్ణశాల వేసుకొని తపస్సు చేస్తున్నాడు. అతడు కొన్నాళ్ళు కందమూలముల తిన్నాడు. కొన్నాళ్ళు ఆకులు తిన్నాడు. కొన్నాళ్ళు నీళ్ళు త్రాగి, కొన్నాళ్ళు కేవలం గాలిని పీల్చుకుని భక్తితో తపస్సు చేశాడు.

అతని భక్తికి మెచ్చి(శ్రీ) వెంకటేశ్వరుడు ప్రత్యక్షమైనాడు. ఆ భక్తుడు స్వామిని అనేక విధముల ప్రార్థించగా స్వామి సంతోషించి, "నీకేమి కావాలో కోరుకోను" మనెను. ఆ మాట విని ఆ భక్తుడు "స్వామి! నాకు కోరికలు లేవు. బ్రతికిన నాళ్ళు నిన్ను గూర్చి తపస్సు చేయుచూ వుండునట్లు అనుగ్రహింపు" మనెను. స్వామి అట్లే యనెను.

పద్మనాభుడు ఇలా తపస్సు చేయుచుండగా ఒకనాడొక రాక్షసుడు ఆకలి బాధతో ఆ భక్తుని మ్రింగుటకు వచ్చెను. పద్మనాభుడు భయపడి భగవంతుని ప్రార్థించి రక్షింపుమని కోరెను.

దయామయుడు, భక్తరక్షకుడు, ఆశ్రితమందారుడైన వెంకటేశ్వరుడు తన భక్తుని మొరవిని వెంటనే చక్రమును పంపెను. ఆ చక్రము తీవ్రముగ వచ్చి రాక్షసుని కంఠము త్రుంచి భక్తుని రక్షించెను. ఆనాటినుండి ఆ తీర్థమునకు "చక్ర తీర్థము" అని పేరు కలిగెను.

Scanned with CamScanner

# కపిల తీర్థము

పూర్వము పురందరుడు అను రాజు ఉండెను. ఆ రాజు మంచి ధర్మగుణము కలవాడు. ప్రజలను కన్నబిడ్డల వలె పాలించుచూ చాలా కాలం రాజ్యమేలెను. ఆ మహారాజునకు ముసలి తనము కూడ వచ్చెను. కాని సంతానము కలుగలేదు. అందువలన అనేక దినములు చింతపడి భగవంతుని గూర్చి ప్రార్థించెను. తరువాత కొంత కాలమునకు కుమారుడు పుట్టెను. వానికి "మాధవుడు" అను పేరు పెట్టి గారాబముగా పెంచుకొనెను.

మాధవుడు పెరిగి పెద్దవాడైనాడు. తండ్రి మాధవునకు పాంచాల దేశ రాజ కుమార్తె అయిన సుశీలను పెండ్లి చేసెను. సుశీల ఉత్తమ ఇల్లాలు. చాలా బుద్ధిమంతురాలు. పతిధర్మము బాగా తెలిసినది. ఇట్లుండ ఒకనాడు మాధవుడు భార్యను చూచి ఇట్లనెను. "ప్రియురాలా! నాకు స్వప్నమున నీపై భ్రాంతి కల్గినది. వెంటనే నా కోర్కె తీర్చు" అని అడిగెను.

ఆ మాటలు విని సుశీల "నాథా! ఇది ధర్మము కాదు. పగటివేళ పశుపక్షి మృగములు సంగమించవచ్చుగాని, మానవులు కలియరాదు. ఇది మహాపాపము" అని అనేక విధముల ప్రార్థించెను. మాధవుడు భార్యమాటలకు ఎదురు చెప్పలేక వెంటనే అరణ్య మార్గమున ప్రయాణించెను. ఒక చెట్టు నీడను చక్కని చుక్కయైన కాంతను చూచెను. మాధవునకు ఆమెపై మోహం కల్గి దగ్గరికి "కాంతా! నీవెవ్వతవు? నీ పేరేమి?" అని అడిగెను. మాధవుని మాటలు విని ఆ సుందరి "అయ్యా! నా పేరు కుంతల. నాది విశాల నగరము, నా తల్లి చంద్రలేఖ నేను వేశ్యను. కామాతురమున సుఖముకై వచ్చితిని" అనెను.

Scanned with CamScanner